

భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

కురుమ సంఘం భవన నిర్మాణానికి రూ.కోటి

» శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): వికారాబాద్ కురుమ సంఘం భవన నిర్మాణానికి ఎస్డీఎఫ్ నిధుల నుంచి కోటి రూపాయలు కేటాయించనున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. శుక్రవారం వికారాబాద్ పట్టణంలోని బిల్లాదాఖలాలో సీడీపీ నిధులతో నిర్మించే భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ సంఘం సభ్యులతో మాట్లాడి భవన నిర్మాణానికి సహకరిస్తానని తెలిపారు. కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎగ్గె మల్లేశం మాట్లాడుతూ అన్ని జిల్లాల్లో భవనాలు ఏర్పాటు చేసుకున్నామని చివర వికారాబాద్ జిల్లాలో ఏర్పాటు అవుతుందన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ప్రతీక్ జైన్, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశం, గొర్రె కాపరుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సదానందం, నాయకులు నాగేశ్, అరుణ్, ప్రశాంత్, గౌరీసతీశ్, స్థానిక నాయకలు సత్యనారాయణ, సుధాకర్ రెడ్డి, రమేశ్, కురుమ సంఘం నాయకులు, ఎంపీడీవో సత్తయ్య పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న స్పీకర్

స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మానవత్వాన్ని చాటుకున్నారు. శుక్రవారం ధారూరులో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ముగించుకుని వికారాబాద్ వస్తున్న సమయంలో అనంతగిరి గుట్ట దిగువన బైక్ ప్రమాదంలో గాయపడి రోడ్డు పక్కన ఉన్న వ్యక్తిని గమనించిన ఆయన కాన్వాయ్‌ను ఆపి గాయపడిన వ్యక్తిని పరామర్శించి సిబ్బందికి అవసరమైన ప్రథమ చికిత్స అందించాలని సూచించారు. వెంటనే అంబులెన్స్‌ను పిలిపించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ధారూరు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని స్పీకర్ ప్రసాద్‌కుమార్ అన్నారు. ధారూరు రైతు వేదికలో శుక్రవారం ఆయన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పాడైన రోడ్లను బాగు చేయటానికి రూ.600 కోట్లు ఖర్చు చేశామన్నారు. ధారూరులో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ.5.22లక్షల విలువైన చెక్కులను 8మంది లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు మాన్‌సింగ్, హన్మంత్ రెడ్డి, రాములు, తహసీల్దార్ సాజిదాబేగం పాల్గొన్నారు.

కార్యకర్తల కష్టం వల్లనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. కష్టపడి పనిచేసే వారికి పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందన్నారు. అలాంటి వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో న్యాయం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచేందుకు నాయకులు, కార్యకర్తలు సన్నద్ధం కావాలన్నారు. టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనహిత పాదయాత్రలో భాగంగా శుక్రవారం పరిగిలోని ఎస్ గార్డెన్స్‌లో ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. దీనికి డీసీసీ అధ్యక్షుడు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అధ్యక్షత వహించారు.



మొక్క నాటుతున్న రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి, పక్కన పీసీసీ చీఫ్, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

మీ కష్టంతోనే అధికారంలోకి..

కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటాం

- కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలవాలి
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్
- నూలు వడికి ఉత్సాహపరిచిన మీనాక్షీ నటరాజన్
- పరిగిలో ఎమ్మెల్యేలు, ముఖ్య నేతల సమావేశం



సమావేశానికి హాజరైన నేతలు

పరిగి/పూడూరు/దోమ, ఆగస్టు1 (ఆంధ్రజ్యోతి): అధికారంలో లేని పదేళ్ల పాటు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి పార్టీ బలోపేతానికి కష్టపడుతూ పోరాటం చేసిన కార్యకర్తలు గుండెల్లో ఉన్నారని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రజల్లో గుర్తింపు ఉండి, గెలిచే సత్తా ఉన్న వారిని ఎన్నికల బరిలో దింపడమే కాకుండా దగ్గరుండి గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలను కాంగ్రెస్ శ్రేణులు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని మెజార్టీ స్థానాలను గెలుపించుకోవాలని సూచించారు. వికారాబాద్ జిల్లా నుంచి సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న విషయాన్ని మీరు గుర్తుంచుకుని స్థానిక సంస్థల ఎన్నికల్లో

మిగతా 7వ పేజీలో...



శ్రమదానం చేస్తున్న పీసీసీ చీఫ్ మహేశ్, ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, మంత్రి పొన్నం

శ్రమదానం.. మొక్కలు నాటిన నేతలు

పరిగి పట్టణ పరిధిలోని టీజీ గిరిజన బాలికల గురుకుల పాఠశాల ఆవరణలో శుక్రవారం ఉదయం శ్రమదానం చేసి మొక్కలు నాటారు. మీనాక్షీ నటరాజన్ స్వయంగా పారతో గంపల్లో మట్టిని నింపి శ్రమదానం చేశారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అనితారెడ్డి తదితరులు శ్రమదానంలో పాల్గొన్నారు. ఒక టిప్పర్ మట్టిని పాఠశాల మైదానంలో గంటరన్నరకు పైగా శ్రమదానం చేసి ఆ మట్టిని చదును చేశారు. ఆ తర్వాత వారంతా మొక్కలు నాటారు.

కర్మాగారం ఎదుట ఆందోళన చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు

సీసీఐలో కాంట్రాక్ట్ కార్మికుల తొలగింపు

తాండూరు రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): కరన్‌కోట్ సీసీఐ(సిమెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) యాజమాన్యం 80 మంది కాంట్రాక్ట్ కార్మికులను తొలగించింది. యాజమాన్యం ఇటీవల ప్యాకింగ్ ప్లాంట్‌కు సంబంధించి టెండర్లను పిలిచింది. బిహార్‌కు చెందిన కమల్ పాండే అనే కాంట్రాక్టర్ టెండర్లు దక్కించుకున్నాడు. ఆ వెంటనే ప్యాకింగ్ ప్లాంట్‌లో పనిచేస్తున్న 80మంది కార్మికులను తొలగించారు. దీంతో శుక్రవారం తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులు ఫ్యాక్టరీ ఎదుట ఆందోళన చేపట్టారు. యాజమాన్యం చొరవచూపి తమకు న్యాయం చేయాలని కోరారు. సీసీఐ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శరణప్ప మాట్లాడుతూ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. అంతకు ముందు కాంగ్రెస్ నాయకులు కార్మికులకు మద్దతు తెలిపారు.

'మహా గర్జన'ను జయప్రదం చేయాలి

కొడంగల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు పింఛన్ల పెంపు కోసం శనివారం కొడంగల్ పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్ హాలులో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే మహాగర్జనను జయప్రదం చేయాలని వీహెచ్‌పీఎస్ జాతీయ అధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, నాయకులు రాంబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కేఎస్‌వీ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మహాగర్జనకు వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ జాతీయ నాయకులు నాగరాజు, కోళ్ల శివ, నరేంద్ర, నర్సయ్య, ఆనంద్, ప్రశాంత్, మల్లికార్జున్, ప్రకాశ్, అంజి, రమేశ్‌బాబు పాల్గొన్నారు.

మరమ్మతులు త్వరగా పూర్తి చేయాలి

వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

నవాబుపేట, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): వసతి గృహాల్లో, ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ప్రతీక్‌జైన్ సూచించారు. శుక్రవారం నవాబుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాల, ఆదర్శ పాఠశాల, బీసీ వసతి గృహం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. బీసీ వసతి గృహం పనులను పూర్తి చేసి 15వ తేదీలోపు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు మెరుగైన విద్యను అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల ప్రబలే అవకాశం ఉన్నందున వసతి గృహాల్లోని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. కేజీబీవీ విద్యార్థులతో ఆయన కాసేపు మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. నవాబుపేట మండలంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతంచేయాలని, లబ్ధిదారులకు చెల్లింపుల్లో ఏదైనా సాంకేతిక లోపాలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ బుచ్చయ్య, ఎంపీడీవో అనురాధ, ప్రిన్సిపాల్‌లు కృష్ణకుమార్, శ్రీలత, పంచాయతీ కార్యదర్శి నవనీత పాల్గొన్నారు.



బోనంతో అదనపు కలెక్టర్ రాధికా గుప్తా, మహిళా అధికారులు

కలెక్టరేట్‌లో బోనాల వైభవం

మేడ్చల్ - మల్కాజిగిరి కలెక్టరేట్‌లో శుక్రవారం బోనాలను ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్ ఆవరణలోని భువనేశ్వరి అమ్మవారికి కలెక్టర్ మను చౌదరి, అదనపు కలెక్టర్ రాధికా గుప్తాతో పాటు పలువురు జిల్లా అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించారు. పోతరాజుల విన్యాసాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి వెళ్లారు. కలెక్టర్ మను చౌదరి కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి వినోద్‌కుమార్, లా ఆఫీసర్ చంద్రావతి, డీఆర్‌డీఏ సాంబశివరావు, జెడ్పీ సీఈవో కాంతమ్మ, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

-మేడ్చల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి ప్రతినిధి)

ప్రభుత్వ భూములను కాపాడాలి

» రేషన్ కార్డుల పంపిణీ వేగవంతం చేయాలి

» మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టర్ మను చౌదరి



పాఠశాల ఆవరణలో మొక్కనాటి నీరు పోస్తున్న కలెక్టర్ మనుచౌదరి

మేడ్చల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలోని ప్రభుత్వ భూములు రక్షించాలని, రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మున్సిపల్, రెవెన్యూ, వైద్య, విద్యాశాఖల అధికారులతో ప్రభుత్వ భూముల పరిరక్షణ, వర్షాకాలం వ్యాధుల నివారణపై అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్‌రెడ్డితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న ఆరోగ్య కేంద్రాలు, విద్యా సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించేందుకు తమ పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి నివేదికలను అందజేయాలన్నారు. 15వ ఆర్థిక కమిషన్ ద్వారా కేటాయించబడిన నిధులను వినియోగించుకుని జిల్లాలో ఆరోగ్య కేంద్రాలను నిర్మాణాలను చేపట్టాలన్నారు. వర్షాకాలం దృష్టిలో

మిగతా 8వ పేజీలో...

బడుల నిర్వహణ ఎలా?

విడుదలకాని పాఠశాల నిర్వహణ నిధులు

- చాక్‌పీసులు, డస్టర్లు సైతం కొనలేని పరిస్థితి
- సొంత డబ్బులు వెచ్చిస్తున్న ప్రధానోపాధ్యాయులు
- విద్యార్థుల సంఖ్య ఆధారంగా నిధులు మంజూరు
- మేడ్చల్ జిల్లాలో మొత్తం 515 స్కూళ్లు



గౌడవెల్లి ప్రభుత్వ పాఠశాల

మేడ్చల్, ఆగస్టు1(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు నిధులు విడుదల కాకపోవడంతో ప్రధానోపాధ్యాయులకు తిప్పలు తప్పడం లేదు. స్కూళ్లలో అవసరమైన చాకుపీసులు, డస్టర్లు, తదితర సామగ్రి కొనుగోలు చేసేందుకు ఏటా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుంది. కానీ ఈ ఏడాది ఇంత వరకు మంజూరు చేయలేదు. ప్రతీ విద్యా సంవత్సరంలో రెండుసార్లు నిర్వహణ నిధులు మంజూరు చేస్తుంది. 2025-26 విద్యాసంవత్సరం ప్రారంభమై దాదాపుగా రెండు నెలలు సమీపిస్తున్నా ఇంత వరకు నిధలు మంజూరు చేయలేదు. దీంతో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సొంత డబ్బులు వెచ్చిస్తూ ఇబ్బంది పడుతున్నారు. ప్రతీ సంవత్సరం జూలై మొదటి వారంలోనే మొదటి విడత నిధులను విద్యాశాఖ విడుదల చేసేది. జిల్లాలో 375 ప్రాథమిక పాఠశాలలు, 22 ప్రాథమికోన్నత

మిగతా 8వ పేజీలో...



త్వరలోనే నిధులు విడుదల

స్కూల్ గ్రాంట్స్ త్వరలోనే విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. అప్పటి వరకు ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకుని ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి.

-విజయకుమారి, జిల్లా విద్యాధికారి, మేడ్చల్

ఇళ్లు కోల్పోతున్న వారికి న్యాయం చేస్తాం

అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



బాధితులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

కొడంగల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): కొడంగల్ వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిలో భాగంగా ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న వారికి న్యాయం చేస్తామని అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ తెలిపారు. శుక్రవారం స్థానిక కడా కార్యాలయంలో ఇళ్లు, స్థలాలు కోల్పోతున్న వారితో సమావేశం నిర్వహించారు. వారికి ఇంటి స్థలం ఇవ్వడంతో పాటు వన్‌టైం సెటిల్‌మెంట్ కింద రూ.7 లక్షల 50వేలు, కొడంగల్ మున్సిపల్ పరిధిలో ప్రభుత్వ నిబంధనల మేరకు గజానికి రూ.1,700 ఉండగా అందుకు రెండింతలు రూ.3,400 చొప్పున ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా కలెక్టర్ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఎక్కువ స్థలం ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి అందరికీ న్యాయం జరిగేలా చూస్తామన్నారు. సమావేశంలో తహసీల్దార్ విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, ఆలయ ఈవో రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎస్.ప్రశాంత్, ఎస్సై సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పంటలకు జీవం

- చెరువులకు జలకళ
- బోరుబావుల్లో పుష్కలంగా నీరు
- వరి సాగుకు సన్నద్ధమవుతున్న రైతులు

8

హెచ్‌పీఎస్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



వికారాబాద్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు చెందిన గిరిజన బాలబాలికల నుంచి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్(హెచ్‌పీఎస్) బేగంపేట్, రామంతపూర్‌లో 2025-26 విద్యాసంవత్సరానికి మొదటి తరగతిలో ప్రవేశాలు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా గిరిజన అధికారి కమలాకర్‌రెడ్డి వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. లంబాడ తల్లి తెగకు 4, ఎరుకల/చెంచులకు 1, ఇతర గిరిజన తెగలకు 1 స్థానం కలిపి మొత్తం 6 సీట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు మించకూడదన్నారు. ఒక్క కుటుంబానికి ఒక్క విద్యార్థికి మాత్రమే అవకాశం ఉంటుందన్నారు. దరఖాస్తులు కలెక్టరేట్‌లోని జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయంలో ఆగస్టు 8 సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులను సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు 8639388553, 9908598481 నంబర్లను సంప్రదించాలన్నారు.

వరద రాలె.. చెరువులు నిండలె

ఆక్రమణలతో వరద కాల్వలు ధ్వంసం

భారీ వర్షాలు కురిసినా చేరని నీరు

వెలవెలబోతున్న మక్కోనికుంట, వేంకటేశ్వర చెరువు

ఆందోళన చెందుతున్న అన్నదాతలు


చుక్క నీరు చేరని మక్కోనికుంట


నీరులేక వెలవెలబోతున్న వేంకటేశ్వర చెరువు

కేశంపేట, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): సమృద్ధిగా వర్షాలు కురిసినా చెరువుల్లోకి నీరు చేరలేదు. చెరువుల్లోకి వెళ్లే వరద కల్వలు ఎక్కడికక్కడ ధ్వంసం కావడంతో వర్షపు నీరు చెరువుల్లోకి చేరే పరిస్థితి లేకుండా పోయింది. మండలంలో జూలై నెలలో సాధారణ వర్షపాతం 136.0 ఎంఎం కురవాల్సి ఉండగా 160.7 వర్షపాతం నమోదైంది. సాధారణ వర్షపాతం కంటే 24.7 ఎంఎం అధికంగా కురిసింది. అయినా మండల కేంద్రంలో ఉన్న రెండు చెరువులు నీరు లేక వెలవెలబోతున్నాయి. మండల కేంద్రంలో కొత్తపేట రోడ్డులోని వేంకటేశ్వర చెరువులోకి చుక్క నీరు చేరలేదు. గతంలో ఉన్న నీరు మాత్రమే చెరువులో దర్శనమిస్తోంది. షాద్‌నగర్ రోడ్డులో ఉన్న మక్కోని కుంటలోకి సైతం వరద నీరు రాలేదు. మక్కోని కుంటకు వర్షపు నీరు వచ్చే పాటు కాలువలు ధ్వంసం కావడంతో చెరువులోకి నీరు చేరలేదు.

ఆక్రమణలతో కాల్వలు ధ్వంసం

వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవగాహన కల్పిస్తున్నా ప్రజలు పెద్దగా పట్టించుకోవడంలేదు. అంతేకాకుండా వారి స్వార్థం కోసం సహజ సిద్ధంగా ఏర్పడిన వాగులు, కాల్వలను ఆక్రమించడంతో వరద నీరు చెరువుల్లోకి చేరకుండా వృథాగా పోతోంది. కొందరు రైతులు తమ వ్యవసాయ భూముల్లో నుంచి ఉన్న వాగులు కనబడకుంట చదునుచేసి వ్యవసాయం చేసుకుంటున్నారు. ఇలా వర్షపు నీరు చెరువులోకి చేరకుండా వృథాగా పోతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాలు కాలువలను పునరుద్ధరిస్తే వర్షపు నీటిని ఒడిసి పట్టుకునే వీలుంటుంది.

చెరువుల్లోకి నీళ్లు రాలేదు



కేశంపేట మండల పరిధిలో పెద్దగా వర్షాలు పడలేదు. గ్రామ సమీపంలోని చెరువులోకి నీరు రాలేదు. జూలైలోనే వారంపాటు వర్షాలు కురిసినా వాగులు పారలేదు. మంగళగూడ, తులవానిగడ్డ, అల్వాల గ్రామాల్లో కురిసిన వర్షానికి కేశంపేట పెద్దవాగు పారింది. కానీ చెరువులోకి నీరు రాలేదు.

- తలసాని వెంకట్ రెడ్డి - కేశంపేట

బాధితులకు తక్షణ వైద్య సేవలు అందించాలి

మేడ్చల్ టౌన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవల కోసం వచ్చే వారికి తక్షణమే వైద్య సేవలు అందించటానికి ఆస్పత్రి సిబ్బంది సిద్ధంగా ఉండాలని జీవీకే, ఈఎంఆర్ఐ డైరెక్టర్ డాక్టర్ రమణా రావు అన్నారు. ఈఎంఆర్ఐ అందజేస్తున్న సేవల్లో భాగంగా శుక్రవారం జీవీ రమణారావు మేడ్చల్‌లోని సీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్య పరికరాలు, ఆస్పత్రిలో కల్పిస్తున్న వసతులను, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. తమ సంస్థ సేవలను మరింత విస్తరిస్తున్నామని తెలిపారు. విపత్కర సరిస్థితుల్లో వైద్యం కోసం కబురు అందుకున్న వెంటనే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సమీప ఆసుపత్రికి తరలిస్తున్నామన్నారు. మందులు, వైద్య పరికరాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. స్థానికంగా నిర్మిస్తున్న వైద్య విధాన పరిషత్ ఆస్పత్రి భవనాన్ని పరిశీలించారు. ఆయన వెంట మేడ్చల్ సీహెచ్‌సీ డాక్టర్లు మాధవి లత, దీప్తి, డీఈఓ అరుణ్, 108 సిబ్బంది ఉన్నారు.


సిబ్బందితో మాట్లాడుతున్న జీవీ రమణారావు

ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

యాచారం, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ఫార్మాసిటీని రద్దు చేసి ఎన్నికల ముందు ఓటర్లకిచ్చిన మాటను నిలుపుకోవాలని, ఈ విషయమై సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడాలని ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు కవుల సరస్వతి, గణేష్ కోరారు. ఈ మేరకు శుక్రవారం జరిగి పాదయాత్రలో ఉన్న కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షినటరాజన్ వినతిపత్రమందించారు. భూసేకరణను రద్దు చేయాలని కోరారు. కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా భూములను స్వాధీనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. దీనిపై సమీక్షించి తగిన నిర్ణయం తీసుకుంటామని మీనాక్షీనటరాజన్ అన్నారు.


మీనాక్షీనటరాజన్‌కు వినతిపత్రం ఇస్తున్న ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు


పాదయాత్రలో భాస్కర్‌రెడ్డి

పాదయాత్రతో కాంగ్రెస్‌కు ప్రజాదరణ

టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి

మహేశ్వరం, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ తలపెట్టిన పాదయాత్రతో మారుమూల గ్రామాల్లో కూడా పార్టీ మరింత బలపడుతుందని టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి అన్నారు. పాదయాత్ర రెండో రోజు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం కాంగ్రెస్ ఇన్‌చార్జి కేఎల్లార్‌తో కలిసి పాల్గన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో మీనాక్షీనటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ నేరుగా ప్రజల సమస్యలు తెలుసుకున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు జంగారెడ్డి, కృష్ణానాయక్, మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇవ్వాలి

మొయినాబాద్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో కాంగ్రెస్ వచ్చిన హామీని నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమకారులు డిమాండ్ చేశారు. ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు యాదిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీనటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఉద్యమకారులకు 250 గజాల స్థలం ఇస్తామని హామీని నెరవేర్చాలని కోరారు. విష్ణువర్దన్, నర్సింహాగౌడ్, మహిపాల్, బలరాం ఉన్నారు.


పీపీసీ అధ్యక్షుడు, మీనాక్షీనటరాజన్‌కు వినతిపత్రం ఇస్తున్న ఉద్యమకారులు


గీతా, విష్ణు సహస్ర నామ పారాయణం చేస్తున్న భక్తులు

ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

కేశంపేట, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బీసా కరుణాకర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామంలోని శివాలయంలో శుక్రవారం గీతా, విష్ణు సహస్ర నామ పారాయణం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యంలో పారాయణంలో పాల్గొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీసా కవిత- కరుణాకర్ రెడ్డి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, రంగయ్య, గుత్తి శేఖర్, చంద్రయ్య, రాఘవేందర్, నిరంజన్, లక్ష్మయ్య, పాండు, కరుణ, వెంకట్ రెడ్డి, విజయలక్ష్మి, శోభ పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం


చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): పేదలకు సీఎంఆర్ఎఫ్ వరమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం పరిధిలోని 62మంది లబ్ధిదారులకు రూ.35.25 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలతోపాటు ప్రజారోగ్య రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తుందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదలకు పూర్తి వైద్యాన్ని అందించేందుకు ఎల్‌వోసీలను అందజేస్తున్నామన్నారు. పేదల సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మొదటి విడత నిధులు మంజూరు కావడంతో లబ్ధిదారులు ఎమ్మెల్యేను సన్మానించారు.

మీ కష్టంతోనే అధికారంలోకి..

(ఐదో పేజీ తరువాయి)

విజయకేతనం ఎగురవేయాలన్నారు. జిల్లా పరిషత్తుతో పాటు అన్ని మండల పరిషత్తులను గెలిపించుకోవాలన్నారు. పేదబడుగు వర్గాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి క్షేత్రస్థాయిలో ఇంటింటికీ తిరిగి విస్తృత ప్రచారం చేయాలన్నారు. బీసీలకు న్యాయం జరిగేలా 42 శాతం రిజర్వేషన్ల కోసం ఢిల్లీలో పోరాటం చేస్తున్నామన్నారు.

స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాలి: మీనాక్షీ నటరాజన్

ఏఐసీసీ కార్యదర్శి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి నిజాయతీ కలిగిన కార్యకర్తలు ఉన్నారన్నారు. ఇది తమకెంతో గర్వకారణమన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా ఇచ్చిన మాట ప్రకారం సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని సూచించారు. అంతకు ముందు ఆమె నూలు వడికి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. చరక ద్వారా స్వదేశీ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, స్వయం ఉపాధికి అది చిహ్నమని ఆమె పేర్కొన్నారు. చరక ఉపయోగించే విధానం, వాడకంతో వచ్చే ఆత్మనిర్భరత, సమాజానికి ఉపయోగాల గురించి ఆమె వివరించారు. చేనేత వస్త్రాలు వాడడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుందని, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం దేశ ఆర్థిక శక్తికి బలమని ఆమె తెలిపారు.



నూలు వడుకుతున్న మీనాక్షీనటరాజన్, పక్కన ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

కాంగ్రెస్ శ్రేణుల్లో నయా జోష్

జనహిత పాదయాత్ర విజయవంతం కావడం పట్ల పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వ్యక్తమవుతోంది. పరిగి నియోజకవర్గంలో చేపట్టిన ఈ కార్యక్రమం జిల్లాలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లో కొత్త జోష్ నింపింది. పాదయాత్రకు జిల్లాలో వచ్చిన స్పందన పట్ల పార్టీ రాష్ట్ర నాయకత్వం, మంత్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. మహేశ్‌కుమార్‌గౌడ్ టీపీసీసీ అధ్యక్షుడిగా నియామకమైన తర్వాత తొలిసారిగా చేపట్టిన పాదయాత్రకు ఉమ్మడి జిల్లాతో పాటు హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి పార్టీ ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



నృత్యం చేస్తున్న మహిళలు

కార్యకర్తల గౌరవం పెరిగేలా: మంత్రి శ్రీధర్‌బాబు



ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండేందుకే టీపీసీసీ పాదయాత్ర చేపట్టిందన్నారు. క్షేత్ర స్థాయిలో కార్యకర్తల గౌరవం పెరిగే విధంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల్లో బలం ఉన్న వారికే పోటీ చేసే అవకాశం లభిస్తుందన్నారు.

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి: డీసీసీ అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి



కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాల గురించి కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి వివరించాలని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. ఆయన మాట్లాడుతూ పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు నిస్వార్థంగా, అంకితభావంతో పని చేసిన కార్యకర్తలే పార్టీకి అసలైన శక్తి అన్నారు. ఎమ్మెల్యేలుగా తాము అనుభవిస్తున్న పదవులు కార్యకర్తల త్యాగ ఫలితమేనని చెప్పారు. ఇందిరమ్మ కన్న కలలు ప్రజాపాలనతో సాకారం అవుతున్నాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో జిల్లాలో కాంగ్రెస్‌దే విజయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్, ఎమ్మెల్యేలు మనోహర్‌రెడ్డి, కాలే యాదయ్య, మల్‌రెడ్డి రంగారెడ్డి, పర్ణికారెడ్డి, కార్పొరేషన్ల చైర్మన్లు కల్వ సుజాత, బొర్రా జ్ఞానేశ్వర్, రంగారెడ్డి జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ అనితారెడ్డి, రంగారెడ్డి డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, పీసీసీ మాజీ కార్యదర్శి సత్యనారాయణ, జాతీయ యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి కొలుకుంద సంతోష్‌కుమార్, డీసీసీ ఉపాధ్యక్షుడు లాల్‌కృష్ణ ప్రసాద్, పాల్గొన్నారు.



లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందజేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ మహేందర్‌రెడ్డి, తదితరులు

ప్రజా ప్రభుత్వం వచ్చాకే సంక్షేమం

» ఐటీ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

ఎల్‌బీనగర్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ప్రజా ప్రభుత్వం వచ్చాకే రాష్ట్రంలో అర్హులకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఐటీ శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. కర్మన్‌ఘాట్‌లోని కొత్తకాపు యాదవరెడ్డి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, కార్పొరేషన్ చైర్మన్లు మల్‌రెడ్డి రాంరెడ్డి, చల్లా నర్సింహారెడ్డి, కాంగ్రెస్ జీహెచ్ఎంసీ ఫ్లోర్ లీడర్ దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్లు వెంకటేశ్వర్‌రెడ్డి, సుజాతానాయక్, జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి, పీసీసీ మాజీ కార్యదర్శి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎల్‌బీనగర్ పరిధిలోని లబ్ధిదారులకు మంజూరైన రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఏ రాష్ట్రంలో లేనివిధంగా రేషన్‌కార్డు ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. అనంతరం ప్రభుత్వ చీఫ్‌విప్ పట్నం మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం సంక్షేమంతోపాటు అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.

'ఇందిరమ్మ' లబ్ధిదారులకు బిల్లులు చెల్లించాలి

కందుకూరు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో బిల్లు లు చెల్లించాలని సహకార సంఘం డైరెక్టర్ ఎస్. వెంకట్‌రాంరెడ్డి శుక్రవారం ఎంపీడీవోకు సరితకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులు నిబంధనల మేరకు ఇంటి ని ర్మాణం చేపట్టినా మొదటి విడతగా బిల్లులు ఎందుకు మంజూరు చేయడం లేదని అన్నారు. లబ్ధిదారులకు వెంటనే బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆయనతో లబ్ధిదారులు ఉన్నారు.

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

తలకొండపల్లి, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఆమనగల్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్‌రెడ్డి అన్నారు. వెల్జాల గ్రామంలో శుక్రవారం లబ్ధిదారులకు మంజూరైన రేషన్ కార్డులను నాయకులతో కలిసి ఆయన అందజేశారు. నాయకులు అజీజ్, అశోక్‌బాబు, ఎండీ ఆరిఫ్, విష్ణు, శ్రీశైలం, సంపత్, మల్లేశ్, సయ్యద్ హాసీప్, శ్రీశైలం, పంచాయతీ కార్యదర్శి ఎం. శరత్, సిబ్బంది, చంద్రకళ తదితరులు ఉన్నారు.

అంబరాన్నంటిన సీత్లా సంబురాలు



ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న వెంకట్‌రాంరెడ్డి

కడ్తాల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొండ్రిగానిబోడు తండాలో శుక్రవారం సీత్లా వేడుకలు అంబరాన్నంటాయి. గిరిజనులు ర్యాలీగా సీత్లా అమ్మవారి ఆలయం వద్దకు చేరుకొని నైవైద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బిచ్యనాయక్, బాల్‌రాజ్, షాబుద్దీన్, బిక్కు నాయక్, నేజ్యనాయక్, శ్రీను నాయక్, నాగ్యనాయక్, చందునాయక్, రమేశ్‌నాయక్, రమేశ్, నంగ్యానాయక్‌పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

యాచారం, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎంపీడీవో రాధారాణి కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం మేడిపల్లి, తమ్మలోనిగూడ గ్రామాల్లో ఆమె పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలని కార్యదర్శులను ఆదేశించారు. ఆయా గ్రామాల్లో ఆసరా పింఛన్ల పంపిణీ తీరును పరిశీలించారు. నడవలేని స్థితిలో ఉన్నవారి ఇంటికెళ్లి పింఛన్ పంపిణీ చేయాలని సూచించారు. ఎంపీడీవోతో కార్యాలయ పర్యవేక్షకురాలు శైలజ తదితరులు ఉన్నారు.

సీపీఐ మహాసభలను జయప్రదం చేయాలి



సభా ప్రాంగణం వద్ద నాయకులు

మొయినాబాద్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): నేడు(శనివారం) మొయినాబాద్‌లో నిర్వహిస్తున్న సీపీఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాస్ కోరారు. శుక్రవారం జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పర్వతాలు సభాప్రాంగణాన్ని సందర్శించారు. ఏర్పాట్లు పరిశీలించారు. వారు మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి 400 మంది ప్రతినిధులు హాజరవుతున్నట్లు చెప్పారు. సీపీఐ పేదల పక్షాన పోరాటం చేయడం జరుగుతుందని చెప్పారు. రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు సభలకు హాజరవుతున్నట్లు చెప్పారు.

చదువుకోవడం ఇష్టంలేక విద్యార్థి ఆత్మహత్య

చేవెళ్ల, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): చదువుకోవడం ఇష్టం లేని ఓ విద్యార్థి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు చేసుకున్న సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆలూర్ గ్రామంలో చోటు చేసుకుంది. సీఐ భూపాల్ శ్రీధర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన ఎరుకల మహిపాల్ కుటుంబం బతుకుదెరువు కోసం కొన్ని నెలల క్రితం చేవెళ్ల మండలం ఆలూర్ గ్రామానికి వలస వచ్చారు. మహిపాల్ టైలర్ పని చేస్తూ పిల్లలను చదివిస్తున్నాడు. చిన్నకుమారుడు విజయ్‌కుమార్(20) ఇంటర్ పూర్తి చేశాడు. గత నెల వికారాబాద్‌లోని ఎస్ఏపీ కళాశాలలో డిగ్రీలో చేరాడు. చదువుపై ఇష్టం లేకపోవడంతో కళాశాలకు వెళ్లడం లేదు. ఈ నేపథ్యంలో కళాశాలకు వెళ్లమని తల్లిదండ్రులు పలుమార్లు మందలించారు. విజయ్‌కుమార్‌కు చదువుపై ఇష్టం లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది గురువారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. రాత్రి ఇంటికి వచ్చిన కుటుంబ సభ్యులు మృతిచెందిన విజయ్‌ను చూసి బోరుమన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మూడు విశ్వ విద్యాలయాల నిర్వహణతో చరిత్ర సృష్టించాం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ టౌన్, ఆగస్టు (ఆంధ్రజ్యోతి): మూడు విశ్వ విద్యాలయాలను నడుపుతూ విద్యారంగంలో సరికొత్త చరిత్ర సృష్టించామని మల్లారెడ్డి విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని మైసమ్మగూడ మల్లారెడ్డి(ఎంఆర్) డీమ్డ్ విశ్వవిద్యాలయం మొదటి సంవత్సరం విద్యార్థుల అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. బహుళ సంస్థల్లో నిపుణుల కొరత తీవ్రంగా ఉందన్నారు. ప్రధానంగా కృత్రిమ మేధా నిపుణుల కొరత చాలావరకు ఉందన్నారు. అందుకు తగ్గట్లు విద్యార్థులకు తమ విద్యాసంస్థల్లో బోధిస్తున్నట్లు తెలిపారు. తమ కళాశాలల్లో చదివిన విద్యార్థులు మంచి ప్లేస్‌మెంట్లతో ప్రపంచ నలుమూలాన స్థిరపడి ప్రపంచానికి కావాల్సిన సేవలను అందిస్తున్నారన్నారు. విద్యార్థులు బాగా చదివి గొప్పస్థాయికి ఎదగడానికి తమసంస్థలు ఎల్లవేళలా చేయూతనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్‌సిటీ సంచాలకులు ప్రీతిరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ యువరాజ్ చిన్నం, డీన్ లు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హై కోర్టు సీనియర్ న్యాయవాది రఘునాథ్

న్యాయవాదులందరూ ఏకం కావాలి

» హై కోర్టు సీనియర్ న్యాయవాది రఘునాథ్

వికారాబాద్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): న్యాయవాదులందరూ ఏకమైతేనే న్యాయవాదుల రక్షణ చట్టం అమలవుతుందని హైకోర్టు సీనియర్ న్యాయవాది రఘునాథ్ పేర్కొన్నారు. శుక్రవారం వికారాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన న్యాయవాదుల సదస్సుకు హాజరై ఆట్లాడారు. రాష్ట్రంలో రోజురోజుకూ న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయన్నారు. దాడులు జరిగినప్పుడు కొద్ది రోజులు విధులు బహిష్కరించామన్నారు. పోలీసులు జారీ చేసే 41ఏ నోటీసులతో న్యాయవాదుల ఉపాధి ప్రమాదంలో పడుతుందన్నారు. అనంతరం రఘునాథ్‌ను బార్ సభ్యులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బస్వరాజ్ పటేల్, ఉపాధ్యక్షుడి శంకరయ్య, కార్యదర్శి వెంకట్ రెడ్డి, న్యాయవాదులు గోవర్ధన్ రెడ్డి, సంపూర్ణనంద్, గోపాల రెడ్డి, కమల్‌రెడ్డి, శ్రీనివాస్ రావు, యాదవరెడ్డి, టి.వెంకటేశ్, శకరయ్య, శుక్లవర్ధన్ రెడ్డి, కాయ్యుమ్, వసుంధర, మహేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయాలి

కందుకూరు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముచ్చర్ల రెవెన్యూలోని 123 సర్వే నంబర్, దెబ్బడగూడ రెవెన్యూలోని 31 సర్వే నంబర్‌లో నెలకొని ఉన్న భూ వివాదాన్ని అధికారులు పరిష్కరించకుండా దెబ్బడగూడ రైతుల వద్ద ఫార్మాసిటీ పేరుతో భూములు తీసుకోవడం దారుణమని బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహా రెడ్డి ఆరోపించారు. దీనిపై గురువారం, శుక్రవారం అధికారులు, రైతుల మధ్య వివాదం తలెత్తడంతో అధికారులతో నర్సింహారెడ్డి మాట్లాడారు. రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఆర్‌డీవో జగదీశ్వర్‌రెడ్డి, ఏడీ సర్వేయర్ శ్రీనివాస్, తహసీల్దార్ గోపాల్ కల్పించుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఫార్మా సిటీని రద్దు చేసి సేకరించిన భూములను తిరిగి ఇస్తామన్న కాంగ్రెస్ హామీని నిలబెట్టుకోవాలన్నారు. నాయకులు లక్ష్మణ్‌ముదిరాజ్, దేవేందర్‌రెడ్డి, జి.రాజేందర్‌రెడ్డి, అంజిరెడ్డి, భూమిరెడ్డి, చెన్నారెడ్డి, జైపాల్‌నాయక్, సుధాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న బొక్క నర్సింహారెడ్డి

రోస్టర్ జీవో 99ను రద్దు చేయాలి

ఘట్‌కేసర్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణలోని రోస్టర్ జీవో 99ను రద్దు చేయాలని మాలమహానాడు జిల్లా కన్వీనర్ గుజ్జుక పరశురాం డిమాండ్ చేశారు. మాలమహానాడు ఆధ్వర్యంలో ఘట్‌కేసర్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో 99కు వ్యతిరేకంగా సామాజిక విద్రోహం దినంగా పాటిస్తూ నల్ల బ్యాడ్జీలను ధరించాలన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా మాలమహానాడు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.జీవో 99 వల్ల మాల విద్యార్థుల భవిష్యత్తుకు ఇబ్బంది కలిగే ప్రమాదం ఉందన్నారు. తక్షణమే ప్రభుత్వం ఈనిర్ణయంపై పునరాలోచన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు నర్సింగ్‌రావు, పడిగం ప్రవీణ్, గడ్డం శ్రీనివాస్, గుమ్మడి రాము, భాస్కర్, సునీల్, కుమార్, బాబు తదితరులుపాఆల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పంపిణీ చేయాలి

తాండూరు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ రోడ్డు మార్గంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే పేద ప్రజలకు పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే.శ్రీనివాస్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మల్కయ్యలు డిమాండ్ చేశారు. వారు తాండూరులో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజాపాలన పేరుతో ఏడాది గడిచినా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు పూర్తిచేయకుండా, ప్రజలకు పంపిణీ చేయకుండా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని చెప్పి రెండుసార్లు అధికారంలోకి వచ్చి పంపిణీ చేయకుండా నిర్లక్ష్యం వహించిందని వాపోయారు. అర్హులకు ప్రాధాన్యత ఇవ్వాలని లేదంటే పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు మహిపాల్, సతీష్, రాములు, చంద్రప్ప పాల్గొన్నారు.

ఎర్రరాయి అక్రమ తవ్వకాలపై దాడులు

» ఐదు ట్రాక్టర్లు, రెండు ఎస్కవేటర్లు స్వాధీనం



పోలీసులు పట్టుకున్న ట్రాక్టర్లు, ఎస్కవేటర్లు

పెద్దేముల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ఎర్రరాయి అక్రమ తవ్వకాలపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేశారు. ఎర్రరాయిని అక్రమంగా తవ్వి తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లు, తవ్వకాలకు ఉపయోగించిన రెండు ఎస్కవేటర్లను టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకొని పెద్దేముల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పెద్దేముల్ మండలం తట్టెపల్లి, పాషాపూర్ శివారు ప్రాంతాల్లో ఎర్రరాయి నిక్షేపాలు ఉన్నాయి. ప్రభుత్వ అసైన్డ్ భూముల్లో ఉన్న ఎర్రరాయి నిక్షేపాలను కర్ణాటక ప్రాంతానికి చెందిన కొంతమంది అక్రమంగా తవ్వకాలు చేపట్టి కర్ణాటకకు తరలిస్తున్నారు. ఇక్కడి ప్రాంతం నుంచి అక్రమంగా ఎర్రరాయి నిక్షేపాలను కర్ణాటక ప్రాంత వ్యాపారులు తరలిస్తున్నా ఇక్కడి అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ విషయమై కొంతమంది నేరుగా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్పీ టాస్క్‌ఫోర్స్ పోలీసులకు ఆదేశాలు జారీ చేయడంతో టాస్క్‌ఫోర్స్ సీఐ అన్వర్‌పాషా ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఐదు ట్రాక్టర్లు, రెండు ఎస్కవేటర్లను స్వాధీనం చేసుకున్నారు. వాటిని పెద్దేముల్ పోలీసులకు అప్పగించారు. ఎర్రరాయి తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా, లేదా? అనే విషయమై విచారణ జరుపుతున్నామని పెద్దేముల్ ఎస్ఐ వేణుకుమార్ చెప్పారు.

పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు



ఎన్నికైన వారికి సన్మానం చేస్తున్న నాయకులు

కోట్‌పల్లి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): పార్టీ కోసం పనిచేసిన వారికి పదవులు దక్కుతాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుందరి అనిల్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదేశాల మేరకు శుక్రవారం బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమక్షంలో జిన్నారం, ఎన్కెపల్లి, గ్రామకమిటీ వేసి అధ్యక్షులను నియమించినట్లు తెలిపారు. జిన్నారం గ్రామ అధ్యక్షుడుగా ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా హసీం, ఎన్కెపల్లి గ్రామ అధ్యక్షుడుగా రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఏసులను ఏకగ్రీకంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, వెంకటేశ్‌యాదవ్, రాములు. మహేందర్, మల్లయ్య పాల్గొన్నారు.

ఎఫ్ఆర్ఎస్ అమలైనా విధులకు ఆలస్యం!



9:42 నిమిషాలకు ఖాళీగా దర్శనమిస్తున్న ఉపాధ్యాయుడి కుర్చీ

కొడంగల్ రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయుల పరిస్థితి అధ్వానంగా ఉందనే ఆరోపణలు ఉన్నాయి. శుక్రవారం నుంచి పాఠశాలల్లో ఫేసియల్ రికగ్నైజ్ సిస్టమ్(ఎఫ్ఆర్ఎస్)ను ప్రభుత్వం అమలు చేసింది. అయితే కొడంగల్ మండలంలోని ప్యాలమద్ది తదితర గ్రామాల్లోని పాఠశాలలకు ఉపాధ్యాయులు సమయానికి హాజరు కాలేదు. ప్రభుత్వం ఎన్ని నిబంధనలు పెట్టినా ఉపాధ్యాయులు పాఠశాల సమయానికి రారు అనే ఆరోపణలు వెలువడుతున్నాయి.



వర్క్‌షాప్ ముగింపు కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు

ఆధునిక వెబ్ టెక్నాలజీపై దృష్టిసారించాలి

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు ఆధునిక వెబ్‌టెక్నాలజీపై దృష్టి సారించాలని అనురాగ్ యూనివర్సిటీ ఐటీ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ నితీషాశర్మ తెలిపారు. పోచారం మున్సిపాలిటీ, వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీలో శుక్రవారం జరిగిన ఫ్రంట్ ఎండ్ డెవలప్‌మెంట్ వర్క్‌షాపు ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. అధునిక వెబ్ టెక్నాలజీలపై దృష్టిసారించాలని తెలిపారు. అధ్యాపకులు ఆనంద్‌బాబు పాల్గొన్నారు.

కామ్రేడ్ కృష్ణమూర్తి సేవలు చిరస్మరణీయం

మంచాల, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధపోరాట యోధుడు కామ్రేడ్ కృష్ణమూర్తి సేవలు చిరస్మరణీయమని సీపీఎం మండల కార్యదర్శి రావుల జంగయ్య కొనియాడారు. కృష్ణమూర్తి 19వ వర్ధంతిని శుక్రవారం మంచాలలోని స్మారకభవన్‌లో ఘనంగా నిర్వహించారు. జంగయ్య మాట్లాడుతూ నిజాం నవాబుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నిర్వహించిన తెలంగాణ సాయుధ పోరాటంలోని గెరిల్లా దళాలకు కృష్ణమూర్తి నేతృత్వం వహించారని గుర్తుచేశారు. సాయుధపోరాట స్ఫూర్తితో పేదల పక్షాన సమరశీల పోరాటాలు కొనసాగిస్తామని చెప్పారు. మండల కమిటీ సభ్యులు పోచమోని కృష్ణ, ఆవుల యాదయ్య, కాళ్ల జంగయ్య, అన్నారం లెనిన్, హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి

(ఐదో పేజీ తరువాయి)

ఉంచుకుని సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురుగునీరు నిల్వకుండా, దోమల నివారణ నిమిత్తం ఎప్పటికప్పుడు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలనానరు. సబ్సిడీపై అందిస్తున్న ఎరువులను పక్కదారి పట్టకుండా, కొరత లేకుండా ఉండేలా మండల స్థాయిలోలో అధికారులు ఫర్టిలైజర్స్ షాపులను ప్రతీ వారం తనిఖీలు చేయాలని సూచించారు. వనమహోత్సవం ద్వారా జిల్లాలో మొక్కలను నాటి నిర్ధేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. సమావేశంలో డీఆర్ఓ హరిప్రియ, ఆర్డీఓలు ఉపేందర్‌రెడ్డి, శ్యాంప్రకాష్, తహశిల్దార్‌లు, మున్సిపల్ కమిషనర్‌లు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థ బలోపేతానికే గురుకులాలు

శామీర్‌పేట: విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం గురుకుల పాఠశాలలను ప్రవేశపెట్టిందని కలెక్టర్ మిక్కినినేని మనుచౌదరి అన్నారు. శుక్రవారం తూంకుంట మున్సిపల్ పరిధిలోని శామీర్‌పేటలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థి దశలోనే లక్ష్యాలను పెట్టుకోవాలని, లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేయాలని సూచించారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ప్రిన్స్‌పాల్ రజనీకాంత్, శామీర్‌పేట తహసీల్దార్ యాదగిరిరెడ్డి, మున్సిపల్ ఈఈ కన్నేశ్వర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ రూప, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పంటలకు జీవం

- చెరువులకు జలకళ
- బోరుబావుల్లో పుష్కలంగా నీరు
- వరిసాగుకు సన్నద్ధమవుతున్న రైతన్న


కులకచర్లలో వరినాట్లు వేస్తున్న కూలీలు


పెద్దేముల్: జలకళను సంతరించుకున్న పెద్దచెరువు

పెద్దేముల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలో నాలుగురోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు చెరువులు, కుంటలు జలకళను సంతరించుకున్నాయి. చెరువుల కింద రైతులు వరిపంటలు సాగుచేసుకునేందుకు సిద్ధమవుతున్నారు. జూన్‌లో వరుణుడు కరుణించకపోవడంతో రైతన్నలు దిగాలు చెందారు. ఎట్టకేలకు జూలై 21 నుంచి భారీ వర్షాలు నమోదవడంతో పంటలకు జీవం పోసినట్లైంది. సుమారు నాలుగురోజులు వర్షాలు జోరుగా కురవడంతో అలుగు పారకపోయినా కొన్నిచోట్ల చెరువులు, కుంటలు నిండుకుండలా జలకళను సంతరించుకున్నాయి. దీంతో ఆయకట్టు రైతుల్లో సంతోషం వెల్లివిరిసింది. ఇప్పటికే దుక్కులు దున్నిపెట్టుకున్న రైతులు వరిమళ్ళు సిద్ధం చేసుకుని కరిగెట్లు చేయడం ఆరంభించారు. ఇంకా వర్షాలు బాగా కురిసి చెరువులు అలుగుపారాలని పలువురు రైతులు కోరుకుంటున్నారు.

బషీరాబాద్: వరుసగా వానలు కురుస్తుండటంతో పంట పొలాలు పచ్చదనంతో కళకళలాడుతున్నాయి. ఈ ఏడాది సీజన్ ప్రారంభంలో వానాల జాడ లేక ఆశలు సన్నగిల్లిన రైతుల్లో ఇటీవల కురిసిన వర్షాలు ఆనందాన్ని నింపాయి. ఎక్కడచూసినా పత్తి మొక్కలు ఏపుగా పెరుగుతూ పచ్చదనంతో రైతులను మురిపిస్తున్నాయి. ఈ సారి మండల వ్యాప్తంగా 12వేల ఎకరాలకు పైగా పత్తిసాగు ఉండోచ్చని వ్యవసాయాధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం పత్తితో పాటు పెసర, మినుము, కంది పంటల సాగు కూడా ఆశాజనకంగానే ఉండటంతో రైతుల్లో సంతోషం వ్యక్తంచేస్తున్నారు.

కులకచర్ల: గ్రామాల్లో వరినాట్లు ఊపందుకున్నాయి. రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. మండలంలో వరితోపాటు మొక్క జొన్న, జొన్న, కంది, పెసర పంటలు సాగు చేశారు.


బషీరాబాద్: గొట్టిగఖుర్దులో కళకళలాడుతున్న పత్తిచేను

బడుల నిర్వహణ ఎలా?

(ఐదో పేజీ తరువాయి)

పాఠశాలలు, 108 ఉన్నత పాఠశాలలు, 10 ఎయిడెడ్ పాఠశాలలు మొత్తం 515 స్కూళ్లు ఉన్నాయి. తరగతి గదుల నిర్వహణకు హాజరు రిజిస్టర్, విద్యుత్తు బిల్లులు, తాగునీరు, చిన్న మరమ్మతులు, చాక్‌పీసులు, ప్రయోగశాలలకు అవసరమైన సామగ్రి, పాఠశాలల్లో ఇతర అవసరాలకు డబ్బు అవసరం ఉంటుంది. అలాగే పరీక్షల నిర్వహణ, జాతీయ పండుగల నిర్వహణకు సైతం వినియోగించాల్సి ఉంటుంది. వీటిని పాఠశాలలకు వచ్చే నిధుల నుంచే అవసరమైన సామగ్రి కొనుగోలు చేయాలి. గత సంవత్సరం మొదటి విడత తొందరగా విడుదల చేసినా.. రెండో విడత మాత్రం మార్చిలో ఇచ్చి వెంటనే ఖర్చు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో ప్రధానోపాధ్యాయులు ఆగమేఘాల మీద వాటి లెక్కలు సమర్పించారు.

30 మంది ఉంటే రూ.10 వేలు

ప్రభుత్వ పాఠశాలల నిర్వహణకు విద్యార్థుల సంఖ్య ఆధారంగా నిధులు అందిస్తుంది. విద్యార్థుల సంఖ్య 1-30 వరకు ఉంటే రూ.10 వేలు, 31-100 లోపు ఉంటే రూ.25 వేలు, 101-250 వరకు ఉంటే రూ. 50వేలు, 251 - 1000 వరకు ఉంటే రూ.75 వేల చొప్పున సంవత్సరానికి మంజూరు చేస్తుంది. వెయ్యి మంది కంటే ఎక్కువగా ఉంటే రూ. లక్ష వరకు వస్తాయి. వీటితో పాఠశాలల్లో చాలా అవసరాలను తీర్చేందుకు అవకాశం ఉన్నా ఇంత వరకు నిధులు విడుదల చేయడం లేదు. దీంతో ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు సొంత డబ్బులు వెచ్చిస్తున్నారు.

క్రీడా పరికరాలు లేక..

ప్రతీ పాఠశాలలకు క్రీడల నిధులు సైతం రావాల్సి ఉంది. పాఠశాలల్లో పీడీలు, పీఈటీలు ఉన్నా విద్యార్థులను ఆటలు ఆడించేందుకు చాలా చోట్ల పరికరాలు లేవు. క్రీడల నిర్వహణకు ఇంత వరకు నిధులు ఇవ్వలేదు. వచ్చే ఆగస్టు నుంచి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటలు జరుగనున్నాయి. వాటిలో పాల్గొనాలంటే విద్యార్థులకు శిక్షణ అవసరం. చాలా పాఠశాలల్లో గ్రామస్తులు, యువజన సంఘాల వారు, ప్రజాప్రతినిధులు క్రీడా పరికరాలు అందిస్తూ ప్రోత్సహిస్తున్నారు. అదే ప్రభుత్వం ఇస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఉపాధ్యాయులకే ఎఫ్ఆర్ఎస్ ఎందుకు?


కుక్కింద గ్రామంలో సభ్యత్వం చేపడుతున్న పీఆర్‌టీయూ సభ్యులు

వికారాబాద్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులకే ఫేసియల్ రికగ్నైజ్ సిస్టమ్(ఎఫ్ఆర్ఎస్) ఎందుకని పీఆర్‌టీయూ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కడియాల చంద్రశేఖర్ ప్రశ్నించారు. కుక్కింద గ్రామంలో శుక్రవారం ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎఫ్ఆర్ఎస్ అమలు ఉపాధ్యాయుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉందన్నారు. ఉపాధ్యాయులకు పూర్తి స్వేచ్ఛనిచ్చి విద్యార్థుల ఉన్నతికి ఉపయోగపడేలా చొరవ తీసుకోవాలన్నారు. ఇలాంటి నిబంధనలతో ప్రమాదాలకు గురయ్యే అవకాశాలున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దోమ అమర్‌నాథ్, వెంకట్ రాంరెడ్డి, నాయకులు కేదర్‌నాథ్, రాఘవేందర్, సతీష్, శ్రీనివాస్, మాణిక్యం, బాబ్యు నాయక్, రాజశేఖర్, అశోక్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

బషీరాబాద్: పీఆర్టీయూటీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షుడు దరిమీది వెంకట్‌రాంరెడ్డి. బషీరాబాద్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.నర్సింహరెడ్డి, రవీందర్ శుక్రవారం ఆయా పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. పీఆర్టీయూ సంఘ ఎమ్మెల్సీ పింగలి శ్రీపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న జరిగే మహాధర్నాకు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలి రావాలన్నారు. ఈ కార్యక్రమంలో రవికాంత్, ఈశ్వర్‌గౌడ్, నాగరాజు, విజయ్‌కుమార్‌జోషి, అయూబపాషా, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ధారూరు: మున్నూర్‌సోమారం ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం పీఆర్టీయూ వార్షిక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆసంఘం జిల్లా అధ్యక్షుడు కె.చంద్రశేఖర్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం కుక్కింద పాఠశాలలో ఉపాధ్యాయులకు సభ్యత్వాలను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మాణిక్యం, మల్లికార్జున్, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రైం కార్నర్

చికిత్స పొందుతూ బాలింత మృతి

పూడూరు, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): చికిత్స పొందుతూ బాలింత మృతి చెందిన ఘటన పూడూరు మండలంలో జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని ఎన్కెపల్లి అనుబంధ గ్రామం చెంచుపల్లికి చెందిన మాదాసు ఎల్లమ్మ(27)కు గతనెల 23న పురుటి నొప్పులు వచ్చాయి. కుటుంబసభ్యులు వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మరుసటి రోజు 24వ తేదీన ఎలమ్మ పాపకు జన్మనిచ్చింది. అదే సమయంలో ఆమెకు గుండెనొప్పి రావడంతో అక్కడి నుంచి హైదరాబాద్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఎల్లమ్మ శుక్రవారం మృతి చెందింది. బిడ్డకు జన్మనిచ్చి ఎల్లమ్మ మృతి చెందడంతో ఆమె భర్త దయాకర్ కన్నీరు మున్నీరుగా విలపించాడు.

పర్మిట్ రూమ్‌లో వ్యక్తి..

పరిగి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మద్యం సేవించేందుకు వచ్చిన ఓవ్యక్తి పర్మిట్‌రూమ్‌లో మృతి చెందాడు. పరిగి బస్టాండ్ ఎదురుగా ఉన్న వైన్‌షాపు పక్కన ఉన్న పర్మిట్ రూమ్‌లో ఓవ్యక్తి మృతి చెందినట్లు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అక్కడికి వెళ్లి వివరాలు సేకరించగా బొంరాస్‌పేట్ మండలం మైలారం గ్రామానికి చెందిన మొగులయ్యగా గుర్తించారు. మొగులయ్య కొంతకాలం నుంచి మద్యానికి బానిసయ్యాడు. దీంతో మొగులయ్య కిడ్నీ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అయినా మద్యం మానలేదు. శుక్రవారం పరిగిలోని పర్మిట్‌రూమ్‌కు వెళ్లి కిందపడిపోయి మృతిచెందినట్లు పోలీసులు గుర్తించారు. ఈ మేరకు పరిగి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చెట్లు నరికివేయించిన మహిళపై కేసు

బషీరాబాద్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): బృహత్ పల్లె ప్రకృతి వనంలో చెట్లను నరికివేయించిన ఓ మహిళపై కేసు నమోదు చేసినట్లు బషీరాబాద్ ఎస్ఐ నుమాన్‌అలీ శుక్రవారం తెలిపారు. మైల్వార్ గ్రామ శివారులోని 10 ఎకరాల ప్రభుత్వ భూమిలో నాటి పెంచిన 18వేల చెట్లను స్థానిక మహిళ మెతుకు బసమ్మ ఆ పొలం తమదంటూ కూలీలతో నరికివేయించడంపై అధికారులు సీరియస్‌గా ఉన్నారు. ఈ విషయమై బషీరాబాద్ ఎంపీడీవో ఆదేశానుసారం గ్రామ కార్యదర్శి నర్సింహగౌడ్ ప్రభుత్వ భూమిలో చెట్లను నరికివేయించిన మహిళపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

తమ్ముడిపై దాడికి పాల్పడిన అన్నపై..

కులకచర్ల, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): తమ్ముడిపై దాడికి పాల్పడిన అన్నపై పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలోని విఠలాపూర్ గ్రామానికి చెందిన కమ్మరి ఆంజనేయులుకు ఇద్దరు కుమారులు మహేశ్, హరీశ్ ఉన్నారు. మహేశ్ శుక్రవారం ఉదయం మద్యం సేవించి తండ్రి ఆంజనేయులుతో దుర్భాషలాడాడు. అప్పుడే వచ్చిన తమ్ముడు హరీశ్ నాన్నను ఎందుకు తిడుతున్నావని నిలదీశాడు. దీంతో రెచ్చిపోయిన మహేశ్ దుర్భాషలాడుతూ అక్కడే ఉన్న పారతో దాడి చేయగా హరీశ్ తలకు తీవ్ర గాయమైంది. ఈ మేరకు దాడికి పాల్పడిన అన్న మహేశ్‌పై చర్యలు తీసుకోవాలని తమ్ముడు హరీశ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

మానవత్వం చాటుకున్న జర్నలిస్టు

- సీఎం దృష్టికి తీసుకెళ్లి సాయం


బాధితుడి వివరాలు సేకరిస్తున్న డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్

పరిగి, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): శ్మశానవాటికలో తలదాచుకుంటున్న వృద్ధుడిని ఆదుకుని ఓ జర్నలిస్టు మానవత్వం చాటుకున్నాడు. వివరాల్లోకి వెళ్తే.. మునిసిపల్ పరిధిలోని కొడంగల్ చౌరస్తాలోని గంగపుత్ర శ్మశానవాటికలో నారాయణ అనే వృద్ధుడు ఇద్దరు పిల్లలతో ఉండటాన్ని చూసిన నగరానికి చెందిన ఓ ఛానల్ జర్నలిస్ట్ చారి చలించిపోయాడు. వారికి సత్వరమే రూ.2వేల ఆర్థిక సాయం, దుస్తులు కొనిచ్చి మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సీఎం ఆదేశాల మేరకు శుక్రవారం డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ బాధితుల దగ్గరు వెళ్లి వివరాలు సేకరించారు. బాధితుల నివాసానికి ఇళ్లు, వృత్తి కోసం ఎలక్ట్రిక్ రిక్షా ఇచ్చేందుకు అధికారులు హామీఇచ్చారు. ఇద్దరు చిన్నారులను గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్లు ఇప్పిస్తామని అధికారులు తెలిపారు.

యూరియా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకోవాలి


మాట్లాడుతున్న మహిపాల్

యాలాల, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): యూరియా, డీఏపీ అధిక ధరలకు విక్రయిస్తే ఫర్టిలైజర్ యజమానులపై చర్యలు తీసుకోవాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.మహిపాల్ డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. తాండూరు పట్టణంలో ఫర్టిలైజర్ షాపులు, రైతు ఆగ్రోస్ షాపుల్లో యూరియా, డీఏపీ ప్రభుత్వం రేటు కంటే రూ.200లు అధిక ధరకు విక్రయిస్తున్నారన్నారు. వ్యవసాయాధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యువజన సంఘం జిల్లా నాయకులు సత్యనారాయణ, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా నర్సింహులుగౌడ్


సీఎం రేవంత్‌రెడ్డితో నర్సింహులుగౌడ్

బొంరాస్‌పేట్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఉపాధిహామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా మండలానికి చెందిన నర్సింహులు గౌడ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. నర్సింహులుగౌడ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎంపిక కావడంతో గ్రామస్తులు భీమయ్యగౌడ్ తదితరులు అభినందనలు తెలిపారు.

ఆర్టీసీ కార్మికుల సాయం

మేడ్చల్ టౌన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ ఆర్టీసీ డిపోలో విధులు నిర్వహించే డ్రైవర్ లక్ష్మప్ప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందటంతో తోటి ఆర్టీసీ కార్మికులు అతడి కుటుంబానికి రూ.76,450 విరాళాన్ని అందజేశారు. ఈ విరాళం డబ్బులను సుధాకర్ చేతుల మీదుగా మృతుడి భార్య కవితకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ రామారావు, ఇంజినీర్ స్నేహలత, డ్రైవర్, కండక్టర్లు పాల్గొన్నారు.

నల్లపోచమ్మ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు


పూజల్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్ టౌన్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మున్సిపల్ పూడూరు గ్రామ గోసాయి గూడలో నిర్వహించిన నల్ల పోచమ్మ విగ్రహప్రతిష్ఠాపన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అమ్మవారి విగ్రహ ఊరేగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు భాస్కర్ యాదవ్ పాల్గొన్నారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

కొడంగల్: శ్రావణమాసంను పురస్కరించుకొని శుక్రవారం స్థానిక మహాదేవ శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. సాయంత్రం గణపతి స్తోత్రం, సామూహిక శివ పురాణ పారాయణం, లింగాష్టకం తదితర పూజలు నిర్వహించారు.

తాండూరులో సమస్యలు పరిష్కరించండి


మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

తాండూరు, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): తాండూరు పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానిక వ్యాపారులు శుక్రవారం మున్సిపల్ మేనేజర్ నరేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని భద్రేశ్వర్‌చౌక్ నుంచి బసవన్న కట్టవరకు రోడ్డుకు ఇరువైపులా కూరగాయలు విక్రయిస్తున్న సమయంలో వాహనదారుల రాకను నియంత్రించాలని కోరారు. మార్కెట్‌లో ఎక్కడబడితే అక్కడ చెత్తచెదారం పడిఉందని మున్సిపల్ ట్రాక్టర్ రావడం లేదని వాపోయారు. కూరగాయలు ఉదయం వేళ విక్రయిస్తున్న సమయంలో ఫోర్‌విలర్ వెహికల్స్ వెళ్తుండటంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని వాపోయారు. ఈ మార్గంలో ట్రాఫిక్ నియంత్రణకు పోలీస్ శాఖతో సంయుక్తంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మున్సిపల్ దుకాణాల సముదాయ ప్రాంతం, ఈ ప్రాంతంలోని ఆలయం వద్ద పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని వెంటనే తొలగించాలని వారు కోరారు. లేని పక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

ప్రజాస్వామ్య పాలనపై అవగాహన ఉండాలి


ఓటింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు

శామీర్‌పేట, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్య పాలనపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఇష్రత్ అన్నారు. కళాశాలలో శుక్రవారం ప్రజాస్వామ్య పద్ధతిలో విద్యార్థి సంఘ మండలిని ఎన్నుకున్నారు. కెప్టెన్, వైస్‌కెప్టెన్, సెక్రటరీతో పాటు 12విభాగాల్లో నాయకులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్స్‌పల్ డాక్టర్ చేతన, స్రవంతి, డాక్టర్ అనిత, ధనవేణి పాల్గొన్నారు.

దోమ మండల ఏపీఎంగా శోభ



దోమ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): మండల నూతన ఏపీఎంగా శోభ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ఏపీఎం సురేశ్ తాండూరుకు బదిలీ అయ్యారు. కులకచర్ల మండలంలో ఏపీఎంగా విధులు నిర్వహిస్తున్న శోభ బదిలీపై దోమ మండలానికి వచ్చారు. మహిళా సంఘాల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం తగదు


అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో

మోమిన్‌పేట్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం తగదని ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. చంద్రయాన్‌పల్లిలో అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, గ్రామ పంచాయతీని శుక్రవారం ఆమె సందర్శించారు. పాఠశాలలో వంటగది, స్టోర్ రూమ్‌ను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. పంచాయతీలో రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మల్లేశం, పంచాయతీ కార్యదర్శి జంగం ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

సీఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు


సీఐ బాలస్వామితో కాంగ్రెస్ నాయకులు

ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వచ్చిన సీఐ బాలస్వామిని అవుశాపూర్ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం కలిసి పుష్పగుచ్ఛం అంద జేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాదవరెడ్డి, జంగయ్య, సందీప్‌రెడ్డి, వామన్‌రెడ్డి, శంకర్‌గౌడ్ తదితరులు సీఐని కలిసిన వారిలో ఉన్నారు.

సంక్షిప్తంగా..

మాజీ ఎమ్మెల్సీ పరామర్శ

వికారాబాద్: కురుమ సంఘం నాయకులు జైదుపల్లి గోపాల్ తండ్రి కుర్వ బీరయ్య మూడు రోజుల కిందట మృతిచెందగా మాజీ ఎమ్మెల్యే, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎగ్గే మల్లేశం శుక్రవారం జైదుపల్లి గ్రామంలోని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో క్యామ మల్లేశం, సత్తయ్య, నాగేశ్ పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

యాలాల: నాగసముందర్ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శుక్రవారం ఏసీడీపీవో శ్రీలక్ష్మి, సూపర్‌వైజర్ రాణి గర్భిణులు, బాలింతలకు తల్లిపాల గురించి వివరించారు.

దుద్యాల: ఆలేడ్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఎంపీవో సత్యనారాయణ శుక్రవారం దుస్తులు పంపిణీ చేశారు. చిన్నారులకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందించాలని సూచించారు.

సైబర్ మోసాలతో జాగ్రత్త

బషీరాబాద్: గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని బషీరాబాద్ ఎస్ఐ నుమాన్‌అలీ సూచించారు. బషీరాబాద్‌లోని జూనియర్ కళాశాలలో శుక్రవారం సైబర్‌క్రైం, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు, షీటీంలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రాఘవులు పాల్గొన్నారు.

నేడు రేషన్‌కార్డుల పంపిణీ

బంట్వారం: మండలంలో నేడు(శనివారం) నిర్వహించనున్న రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోచారం వెంకటేశం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. సుధాకర్‌గౌడ్ ఫంక్షన్‌హాల్‌లో లబ్ధిదారులకు రేషన్‌కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

బీజేపీ నాయకులు ధర్నా చేయడం అవివేకం

నవాబుపేట: బీజేపీ నాయకులు ధర్నా చేయడం అవివేకమని కాంగ్రెస్ నాయకులు రంగారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల బీజేపీ నాయకులు ఎమ్మెల్యే రోడ్డు బాగుచేయడం లేదని ధర్నా చేయడం కంటే ఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డితో రోడ్డు మంజూరు చేయిస్తే బాగుంటుందన్నారు.

విద్యార్థులకు ఈఎన్‌టీ, హియరింగ్ చికిత్సలు

వికారాబాద్: ఆశ్రయ్ ఆకృతి సంస్థ కమ్యూనిటీ ఔట్రీచ్ కార్యక్రమం కింద ఆలంపల్లి ఎంపీపీఎస్, జడ్పీహెచ్ఎస్‌లో ఈఎన్‌టీ, వినికిడి ఇతర వైకల్యాల స్క్రీనింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని క్వాల్ కామ్ సహకారంతో చేపట్టారు. లబ్ధిదారులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో ప్రధానోపాధ్యాయులు ఎన్.బాబు సింగ్, ఆరిఫ్, ఈఎన్టీ నిపుణులు డాక్టర్ దివ్య, ఆడియోలాజిస్ట్ భర్గవ్ రావు, మల్టీ డిసిప్లినరీ రీహ్యాబిలిటేషన్ నిపుణురాలుసౌమ్య, పోలీస్ శాఖ నుంచి నరేంద్ర సీవోపీ ఆశ్రమ్ ఆకృతి బృందం పాల్గొంది.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కులకచర్ల/దౌల్తాబాద్: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య సిబ్బంది తెలిపారు. కులకచర్ల, బండవెల్కిచర్ల, కుసుమ సముద్రం గ్రామాల్లో శుక్రవారం ఆశా, ఆరోగ్య సిబ్బంది లార్వ, ఫీవర్ సర్వే నిర్వహించారు. దౌల్తాబాద్‌లోని బీసీ బాలుర వసతి గృహంలో శుక్రవారం సాయంత్రం కొడంగల్ సబ్ యూనిట్ అధికారి పకీరప్ప కీటకజనిత వ్యాధులు ప్రబలకుండా అన్ని గదుల్లో దోమల నివారణకు మందును పిచికారి చేయించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

దోమ/పెద్దేముల్: మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో గ్యమానాయక్, ఎంఈవో వెంకట్ సూచించారు. దిర్సంపల్లి ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పెద్దేముల్‌లోని గొట్లపల్లి సమీపంలోని ఆదర్శపాఠశాల, కళాశాలలో తహసీల్దారు వెంకటేష్ ప్రసాద్ మండల విద్యాధికారి నర్సింగ్ రావుతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఐదునెలల నుంచి వంట బిల్లులు రావడం లేదని ఏజన్సీ నిర్వాహకులు అధికారులకు ఫిర్యాదు చేశారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయండి

కొడంగల్ రూరల్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం ఇల్లులేని నిరుపేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా అందిస్తున్న ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శి చైతన్య కుమార్ అన్నారు. టేకుల్‌కోడ్, అనుబంధంగా ఉన్న టేకుల్‌కోడ్ తండా, మొత్కుల బండ తండాలో శుక్రవారం ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.

ఘనంగా గోపాల్ జన్మదిన వేడుకలు


గోపాల్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వికారాబాద్, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోపాల్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సమక్షంలో ఈ వేడుకలను నిర్వహించగా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి గోపాల్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు.

బషీరాబాద్ ఎస్ఐ-2గా శ్రీనివాస్

బషీరాబాద్, ఆగస్టు 1(ఆంధ్రజ్యోతి): బషీరాబాద్ ఎస్ఐ-2గా ఎస్.శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు నియామక ఉత్తర్వుల కాపీని ఎస్ఐ నుమాన్‌అలీకి శుక్రవారం అందజేశారు. ఎస్ఐతో పాటు పోలీసులు పలువురు ఆయనకు స్వాగతం పలుకుతూ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జిని కలిసిన మాజీ ఎంపీపీ

దోమ, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఏఎస్ గార్డెన్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో దోమ మాజీ ఎంపీపీ అనసూయ ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఇంగ్లీష్ వర్షన్ బుక్‌ను ఆమెకు బహూకరించారు.

చౌడాపూర్: జనహిత పాదయాత్రలో భాగంగా శుక్రవారం పరిగి నియోజకవర్గంలో పర్యటించిన ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డిని మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిని శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అశోక్‌కుమార్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాగరాజు, మాజీ సర్పంచ్ శేఖర్, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పూడూరు: తుంకలగడ్డలో శుక్రవారం జనహిత పాదయాత్ర జరిగింది. ఇందులో భాగంగా తుంకలగడ్డలోని గురుకుల బాలికల సంక్షేమ పాఠశాలలో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ మీనాక్షి నటరాజన్‌తో కలిసి పరిగి నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, పూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేందర్, పీఏసీఎస్ చైర్మన్ సతీష్‌రెడ్డి శ్రమదానంలో పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ వద్ద పాము కలకలం


కులకచర్ల పంచాయతీ వద్ద పట్టుకున్న పాముతో ఆజమ్

కులకచర్ల, ఆగస్టు 1 (ఆంధ్రజ్యోతి): కులకచర్ల గ్రామ పంచాయతీ వద్దపాము కలకలం రేపింది. పంచాయతీ ప్రహరీలోకి శుక్రవారం మధ్యాహ్నం పాము చొరబడింది. భయాందోళనకు గురైన సిబ్బంది స్నేక్ క్యాచర్ ఆజమ్‌కు సమాచారం అందించారు. ఆజమ్ అక్కడికి చేరుకొని పామును పట్టుకొని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు. పాములు ఎక్కడైనా ఇళ్లలోకి ఇతర ప్రాంతాల్లోకి ప్రవేశిస్తే తనకు సమాచారం అందించాలని తెలిపాడు.